**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 31 జనవరి, 2022.**

బాలికలకు, మహిళలకు రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. దిశా చట్టం చేసినప్పటికీ ఆ దిశగా ఆచరణాత్మకంగా చర్యలేవీ కనిపించడం లేదు. శనివారం విజయవాడలో జరిగిన బాలిక ఆత్మహత్య ఉదంతమే అందుకు నిదర్శనం. ఈ ఘోరానికి పాల్పడిన దుండగుణ్ణి కఠినంగా శిక్షించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. బాలిక కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరుతున్నాము.

రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు కేంద్రం దిశ చట్టాన్ని ఆమోదించక పోవడం దారుణం. మహిళల రక్షణ పట్ల కేంద్ర వివక్షాపూరిత వైఖరికి ఇది నిదర్శనం.

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయడంతో పాటు బాలికల్లో ఆత్మవిశ్వాసం కల్పించేందుకు విద్యాలయాలు, నివాస ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇందుకోసం తక్షణం అన్ని మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి